

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావు పక్కన ఎస్పీ రాహుల్ హెగ్డే, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత

# అఫిడవిట్‌లో ప్రతి కాలమ్ నింపాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్
- ఈ 10 వరకు నామినేషన్ల స్వీకరణ

సూర్యాపేట, నవంబర్ 3 : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు అఫిడవిట్ సమర్పించాలని, అఫిడవిట్‌లో ప్రతి కాలమ్‌ను నింపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్‌ను ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకార ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ నెల 13న స్క్రూటినీ, 15న విత్‌డ్రా ఉంటాయన్నారు. నామినేషన్ పత్రాలు అందించే సమయంలో ప్రతి అభ్యర్థి ఫామ్-26 అఫిడవిట్ అందించాలని సూచించారు. ఈ అఫిడవిట్‌లో ప్రతి కాలం నింపి ఇవ్వాలని లేకుంటే నామినేషన్ పత్రం రిజక్ట్ అవుతుందని తెలిపారు. సమాధానం లేకుంటే నిల్ అని రాయాలన్నారు. కాని కాలిగా మాత్రం వదలొద్దన్నారు. అఫిడవిట్‌లో ఆస్తులు, కేసులు, ఇతర వివరాలు పొందుపరుచాలని తెలిపారు. ఎలాంటి అనుమానం ఉన్నా నామినేషన్ కేంద్రంలోని హెల్ప్ డెస్క్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. నామినేషన్ వేసే సమయంలో తన ఓటు గుర్తింపు కార్డు, కొత్త ఓటర్ లిస్ట్ ప్రకారం ఎపిక్ కార్డును అందించాలన్నారు. రాజకీయ పార్టీలు ఏ, బీ ఫామ్‌లు పూర్తిగా నింపి అందించాలని, లేనివారు పది మంది బలపరిచి ఉన్న సంతకాలతో నామినేషన్ పత్రాలు అందించాలన్నారు. ఏ, బీ ఫామ్‌లు సరైన విధంగా అందించని వారిని ఇండిపెండెంట్‌గా గుర్తిస్తామన్నారు. నామినేషన్ల స్వీకార కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్లు దాఖలు చేసిన నాటి నుంచి అభ్యర్థుల ఖర్చు మొదలవుతుందని చెప్పారు. రూ.20 వేల ఖర్చు దాటినవారు అకౌంట్ ద్వారా చెల్లింపులు ఉండాలని సూచించారు. మోడల్ కోడ్ సీరియస్‌గా అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

### బార్ కోడ్‌తో లిక్కర్ డంప్‌ను అడ్డుకుంటాం : ఎక్సైజ్ సూపరింటెండెంట్

ఇతర ప్రాంతాల నుంచి లిక్కర్ డంప్ కాకుండా బార్ కోడ్ విధానంతో వాటిని అడ్డుకుంటామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత తెలిపారు. అక్రమ మద్యం తరలిస్తున్నట్లు అనుమానం వస్తే 18004252523 , 08654-222641 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా 13 స్పెషల్ టీమ్‌లు పనిచేస్తున్నాయని చెప్పారు. ఎక్కడ అనుమానం వచ్చినా జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్ చెక్ చేయడం జరుగుతుందన్నారు. వైన్ షాపుల్లో కొనుగోలు చేసిన మద్యం సరైనదా? కాదా? అని తెలుసుకునేందుకు verit మొబైల్ యాప్ ద్వారా బాటిల్ మూత పైగల హోల్ గ్రామ్‌ను స్కాన్ చేస్తే బాటిల్ బ్రాండ్, పరిమాణం, ఎంఆర్‌పీ, బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, బాటిల్ జారీ చేయబడిన డిపో, వైన్ షాప్ పేరు డిస్‌ప్లే అవుతుందన్నారు. ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

### వివాదాస్పద పోస్టులు పెడితే కేసులు : ఎస్పీ రాహుల్ హెగ్డే

ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ రాహుల్ హెగ్డే హెచ్చరించారు. జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర బలగాలు ఉపయోగించి సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికలు సజావుగా జరిగేలా చూస్తామన్నారు. సీ-విజల్‌లో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై 100 నిమిషాల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 1,458 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, లైసెన్స్ తుపాకులను వెనక్కి తీసుకున్నట్లు తెలిపారు. అంతరాష్ట్ర చెక్ పోస్టుల వద్ద ఇరు రాష్ట్రాల పైపు చెక్ చేయడం జరుగుతుందని, అవి పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉన్నాయన్నారు.


బొడ్రాయిబజార్ : 9వ వార్డులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ


సూర్యాపేటరూరల్ : రాయిన్‌గూడెంలో ప్రచారం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

# మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ సూర్యాపేట నియోజక వర్గ అభ్యర్థి, మంత్రి జగదీశ్‌రెడ్డిని జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గడప గడపకూ వివరిస్తూ శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి చేసే వాళ్లను ఆదరించి మరింత అభివృద్ధిని కొనసాగించుకునేందుకు బాటలు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని నాగభూషణం, నీలాల లక్ష్మయ్య, బొడ్డు దుర్గయ్య, పందిరి సైదులు, మచ్చ రాము, బాలెంల సాయికుమార్, గుంజ శ్రీను, కంకణాల సందీప్, బొజ్జ సందీప్, వేల్పుల క్రాంతి, పాల్వాయి పవన్, పందిరి సువర్ణ, నీలా నాయక్, సప్పిడి ఆరోగ్యమ్మ, బొల్లెద్దు విజయ, బీఈఆర్‌ఎస్ నాయకులు, వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముస్లిం మైనార్టీల ఇంటింటి ప్రచారం..

బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ముస్లిం మైనార్టీ నాయకులు పట్టణంలోని 40వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎస్.కె.తాహేర్ పాషా, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ రియాజుద్దీన్, ఉర్ధుఘర్ చైర్మన్ కరాటే సయ్యద్, మండల కో ఆప్షన్ మెంబర్ మౌలానా గాలీబ్, నసీర్ పాల్గొన్నారు.

### ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే ఆకాంక్ష..

సూర్యాపేట రూరల్, నవంబర్ 3 : రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి ఆకాంక్ష అని మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 10, 11, 30 వార్డుల్లో ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. గతంలో బీఆర్‌ఎస్‌కు వేసిన ఓటు కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమం తీసుకొచ్చిందన్నారు. మరోసారి గెలిపిస్తే కేసీఆర్ బీమా, అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్ రూ.5,016కు పెంపు, దివ్యాంగులకు రూ.6 వేలు, రైతు బంధు రూ.16 వేలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్య రక్షకు రూ.15 లక్షలు, సౌభాగ్యలక్ష్మి కింద మహిళల జీవన భృతికి రూ.3 వేలు, రూ.400కే గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి జగదీశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చిత్తలూరి కృష్ణ, ముత్యాల పిచ్చయ్య, మోదుగు సంజీవరెడ్డి, కనకయ్య పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం..

ఆత్మకూర్.ఎస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను మండంలోని పాతర్లపహాడ్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి వివరించారు. అలాగే బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ మంత్రి జగదీశ్‌రెడ్డిని మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆలకుంట్ల వెంకన్న, కట్ల పవన్, బద్రి, ఉప్పుల అంజయ్య, కొంగలి మధుసూదన్, ఆరెంపుల రవి, కాకి అనంతరెడ్డి, కొరివి నాగయ్య, వెంకటమల్లు, పిచ్చయ్య, జటంగి వెంకటయ్య, గంగరాజు, మధు పాల్గొన్నారు.


బొడ్రాయిబజార్ : 40వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీలు


ఆత్మకూర్.ఎస్ : పాతర్లపహాడ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# నేడు సూర్యాపేటలో నీటి సరఫరాకు అంతరాయం

బొడ్రాయిబజార్, నవంబర్ 3 : జిల్లా కేంద్రంలో శనివారం మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట మున్సిపాలిటీకి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్ లైన్ ఎయిర్ వాల్‌ని గుర్తు తెలియని వ్యక్తులు తెల్ల వీరప్పగూడెం, అడవిదేవులపల్లి మండలం వద్ద డ్యామేజ్ చేయడంతో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

## తొలి రోజు ఒక్కటే నామినేషన్

సూర్యాపేట, నవంబర్ 3 : ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల ఘటం మొదలైంది. శుక్రవారం తొలిరోజు సూర్యాపేట అసెంబ్లీ నియోజక వర్గానికి ఒకటే నామినేషన్ దాఖలు అయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీరబ్రహ్మాచారి తెలిపారు. ప్రజావాణి పార్టీ తరుపున లింగిడి వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.

# ఎన్నికల వ్యయం లెక్కలు పక్కాగా ఉండాలి

- ఎన్నికల వ్యయ పరిశీలకుడు విజయ్ నెట్కే

సూర్యాపేట, నవంబర్ 3 : ఎన్నికల వ్యయాలపై నిఘా ఉంచాలని, లెక్కలు పక్కాగా తీయాలని సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల వ్యయ పరిశీలకుడు విజయ్ నెట్కే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సూర్యాపేట, తుంగతుర్తి నియోజక వర్గాల ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, పోలీస్ బృందాలతో వ్యయ ఖర్చులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెక్ పోస్టుల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. అంతకు ముందు బ్యాంక్ లావాదేవీలు, మీడియా సెంటర్, ఇంటిగ్రేటెడ్ ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంక, నోడల్ ఆఫీసర్లు సతీశ్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, డీఎస్పీ నాగభూషణం, రమేశ్‌కుమార్, వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీధర్ పాల్గొన్నారు.


సూర్యాపేట నియోజక వర్గ నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు విజయ్ నెట్కే

### నామినేషన్ల ప్రక్రియ పరిశీలన..

సూర్యాపేట నియోజక వర్గ తొలి రోజు నామినేషన్ల ప్రక్రియను సూర్యాపేట, తుంగతుర్తి ఎన్నికల వ్యయ పరిశీలకుడు విజయ్ నెట్కే పరిశీలించారు. సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాట్లపై సూర్యాపేట ఆర్ఓ కె.వీరబ్రహ్మాచారితో చర్చించారు. ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, తాసీల్దార్లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య, రంగారావు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


డాక్టరేట్ అందుకుంటున్న రాజేశ్

# కోదాడ వాసికి డాక్టరేట్

కోదాడ టౌన్, నవంబర్ 3 : పట్టణానికి చెందిన విద్యావేత్త హసనాబాద రాజేశ్ ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. వినియోగ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి వినియోగ వస్తు బ్రాండ్ వ్యూహలపై చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ లభించింది. శుక్రవారం వర్సిటీ వీసీ రవీందర్, అమెరికా అబోడ్ కంపెనీ కార్యనిర్వాహక అధికారి నారాయణన్ చేతుల మీదుగా రాజేశ్ అవార్డు అందుకున్నారు.